# ప్రశ్నల తయారీలో స్పష్టత అవసరం

సి.సి.ఇ. విధానంలో ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయడం కంటే కూడా మంచి ప్రశ్నలను ప్రశ్నలను రూపకల్పన చేయడం చాలా ముఖ్యమైనది. అపుడే అవి విద్యార్థుల స్థాయికి చేరుకుంటాయి. ప్రశ్నలతో విద్యార్థి స్థాయిని, సామర్ధ్యాలను అంచనా వేయాలా ? లేదా ఇంటలిజెన్స్ ను అంచనా వేయాలా? అంటే , విద్యార్థుల స్థాయిని అంచనా వేయాలని అంటాను నేను. ఎందుకంటే ఇది కామన్ ఎగ్జామ్ / పబ్లిక్ ఎగ్జామ్ కనుక (టాలెంట్ టెస్ట్ కాదు అని నా అభిప్రాయం).

విద్యార్థులకు కేవలం తను చదివే పాఠ్యపుస్తకమే కాదు, అతను ఎదుర్కొనబోయే ప్రశ్న పత్రం కూడా చైల్డ్ ఫ్రెండ్లీ అనిపించేలా ఉండాలి. అపుడే అది సి.సి.ఇ. అవుతుందని నా అభిప్రాయం. మీలో ఎందరు ఏకీభవిస్తారో ?!

అందులో ఏ విద్యా ప్రమాణం క్రింద ఎలాంటి ప్రశ్నలను ఎంపిక చేయాలని నిర్ణయించుకోవడానికి చక్కని ప్రణాళిక అవసరం.

**ప్రశ్న :** 'A' ఒక అయానిక పదార్థం 'B'ఒక సమయోజనీయ పదార్థం 'C'ఒక ధృవశీల సమయోజనీయ పదార్థం పట్టిక ఆధారంగా 'A', 'B', 'C' ధర్మాలను (ఎక్కువ లేదా తక్కువ) రాయండి.

( AS-4)

| అంశం | A | B | C |
|---|---|---|---|
| ద్రావణీయత | | | |
| భాష్పీభవన స్థానం | | | |
| ద్రవీభవన స్థానం | | | |

**విశ్లేషణ :**

విద్యా ప్రమాణం-4 ఉద్దేశ్యం ప్రకారం విద్యార్థి సమాచార సేకరణ నైపుణ్యాలు మరియు ప్రాజెక్టు పనులను చేసే నైపుణ్యాలను కలిగి ఉండాలి. ఈ ఉద్దేశ్యం ప్రకారం విద్యార్థి దత్తాంశాన్ని సేకరించడం, సేకరించిన దత్తాంశాన్ని విశ్లేషించడం, అవసరాన్ని బట్టి పట్టికల రూపంలో దత్తాంశాన్ని క్రోడీకరించగలగడంతో పాటుగా ఇవ్వబడిన పట్టికలను లేదా దత్తాంశాన్ని విశ్లేషణ చేయడం, అవసరమైన రూపంలోకి మార్చుకోగలగాలి.

IGNITE PHYSICS THINK BETTER ignitephysics.weebly.com

పైన ఇవ్వబడిన ప్రశ్న విద్యా ప్రమాణం-4 కు చెందుతుందని నేను భావించడం లేదు.

పట్టిక రూపంలో ఇవ్వబడినంత మాత్రాన విద్యా ప్రమాణం-4 అయిపోదు. ప్రశ్న సరళి మరియు విద్యార్థి స్థాయి దృష్టిలో ఉంచుకోవాలి.

**అదే ప్రశ్నను ఇలా అడుగవచ్చును.**

**ప్రశ్న :** 'A' ఒక అయానిక పదార్థం. 'B'ఒక సమయోజనీయ పదార్థం. 'C'ఒక ధృవశీల సమయోజనీయ పదార్థం. అయితే 'A', 'B' , 'C' లకు సంబంధించి ద్రావణీయత, భాష్పీభవన స్థానం, ద్రవీభవన స్థానం మధ్య తేడాలను వ్రాయండి.

ఇలా ప్రశ్నను అడిగితే అది విద్యా ప్రమాణం-11 అవుతుంది కదా !

అంటే ఒకే ప్రశ్న రెండు రకాల విద్యా ప్రమాణాలను ప్రదర్శించునా! అయితే కావచ్చునేమో!

కానీ ఏ విధంగా చూసినా

పైన నమూనా లో చూపబడిన ప్రశ్న బట్టీ విధానాన్ని ప్రోత్సహిస్తుందే తప్ప, విశ్లేషణ సామర్థ్యాన్ని అంచన వేయలేదు. కాదంటారా !

అసలు విద్యా ప్రమాణం-4 లో భాగంగా పట్టికలకు సంబంధించిన ప్రశ్నలను ఇవ్వవలెనంటే.....

పట్టిక లో సమాచారాన్ని ఇచ్చి ప్రశ్నలను అడగాలి. లేదా

దత్తాంశాన్ని ఇచ్చి పట్టికల రూపంలో మార్చమని కోరాలి. లేదా

పట్టికను ఇచ్చి నింపమని కోరాలి.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

కానీ పైన నమూనా లో చూపబడిన ప్రశ్నలో దత్తాంశంగా ఇవ్వబడిన అంశం ఏమున్నది? అది పట్టిక పూర్తి చేయుటకు ఏ విధంగా విద్యార్థికి అనుకూలంగా ఉంటుంది.

ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు వ్రాయడానికి మార్కెట్‌లో గైడ్స్ , ప్రశ్నల నిధులను ముందు వేసుకుని బట్టీ పెట్టవలసిందేనా!

????????????????????????????!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!.........................!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!???????????????????

**ప్రశ్న ఇలా ఉంటే ....................**

**ప్రశ్న :** ‘A’ ఒక అయానిక పదార్థం. ‘B’ఒక సమయోజనీయ పదార్థం. ‘C’ఒక ధృవశీల సమయోజనీయ పదార్థం. అయానిక పదార్థాలు వాటి పరమాణువుల మధ్య బలమైన ఆకర్షణ బలాలను కలిగి ఉంటాయి. సమయోజనీయ పదార్థాల మధ్య బంధాలు బలహీనంగా ఉండడం వల్ల వాటి ద్రవీభవన, భాష్పీభవన స్థానాలు చాలా తక్కువగా ఉంటాయి. ధృవశీల సమయోజనీయ బంధం గల పదార్థాల ధర్మాలు అయానిక మరియు సమయోజనీయ సమ్మేళనాల ధర్మాలకు మధ్యస్తంగా ఉంటాయి. ఈ దత్తాంశం ఆధారంగా దిగువ పట్టికలో ‘A’, ‘B’, ‘C’ ధర్మాలను (ఎక్కువ లేదా తక్కువ లేదా మధ్యస్తం) రాయండి. ( AS-4)

| అంశం | A | B | C |
|---|---|---|---|
| పరమాణువుల మధ్య ఆకర్షణ బలాలు | | | |
| భాష్పీభవన స్థానం | | | |
| ద్రవీభవన స్థానం | | | |
| రసాయన చర్య వేగం | | | |

**(లేదా)**

**ప్రశ్న :** ‘A’ వంటి అయానిక పదార్థముల ద్రవీభవన స్థానాలు వాటి పరమాణువుల మధ్య గల బలమైన ఆకర్షణ బలాల వల్ల అధికంగా ఉంటాయి. ‘B’ ఒక సమయోజనీయ పదార్థం. ‘B’ వంటి పదార్థాల యొక్క భాష్పీభవన స్థానాలు, ‘A’ వంటి పదార్థముల భాష్పీభవన స్థానాల కంటే తక్కువ. అయానిక పదార్థాలు రసాయన చర్యలలో అధిక క్రియాశీలతతో పాల్గొనును. ఈ దత్తాంశం ఆధారంగా దిగువ పట్టికలో ‘A’, ‘B’ ధర్మాలను (ఎక్కువ లేదా తక్కువ) రాయండి.

( AS-4)

| అంశం | A | B |
|---|---|---|
| పరమాణువుల మధ్య ఆకర్షణ బలాలు | | |
| భాష్పీభవన స్థానం | | |
| ద్రవీభవన స్థానం | | |
| రసాయన చర్య వేగం | | |

IGNITE PHYSICS THINK BETTER ignitephysics.weebly.com

**ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ( సిసిఇ కనుక )**

**ఇంకా ఇంత కంటే మంచి రూపంలో ప్రశ్నను తయారు చేయాలి.**

## The Question Paper Should also be Child Friendly

**ఈ వ్యాఖ్యను సకారాత్మకంగా భావించగలరని భావిస్తున్నాను.**

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com